# ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరణ


దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ మనూచౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధశాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి : ఎమ్మెల్యే

**నర్సాపూర్ రూరల్, అక్టోబరు 28,ప్రభాతవార్త:** రైతులు పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కాగజ్ మద్దూర్, నత్నయపల్లి, పెద్ద చింతకుంట, చిప్పలతుర్తి, జక్కపల్లి, ఆద్మాపూర్ గ్రామాలో ప్రాథమిక సహకర సంఘం ఆధ్వర్యంలో అలాగే మహ్మదాబాద్‌లో గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ధాన్యానికి కనీస మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320 కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ. 2300, సన్నరకం ధాన్యానికి అదనంగా రూ. 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని, రైతులు మధ్యదళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షులు నయిం ఉద్దిన్,పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, ఎంపీవో వైద్య శ్రీనివాస్, ఏపీఎం గౌరి శంకర్,పార్టీ అధ్యక్షులు బోగ శేఖర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రాగౌడ్, మన్సూర్, బాబ్యనాయక్, సత్యంగౌడ్, సూరారం నర్సింలు, షెక్ హుస్సేన్,నర్సింగరావు, శివ,శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతి గౌడ్, జగుపతి, విఠల్,మానయ్య, శ్రీశైలం యాదవ్, కృపాచారి, తదితరులు పాల్గొన్నారు.


ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరి

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి

**సంగారెడ్డి బ్యూరో అక్టోబరు 28,ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను ప్రాధాన్యతనిస్తూ సత్వర సరిష్కారానికి సంబందిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. సోమవారం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో 66 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా, ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో కలెక్టర్ క్రాంతి వల్లూరి, అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ పద్మజ రాణి పాల్గొని ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.

### ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి

## సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### -మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 28 ప్రభాతవార్త:** ప్రజావాణిలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ధరణి సమస్యలు-30, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు-14, పింఛన్లు-2, ఎంప్లాయ్‌మెంట్-1, రుణమాఫీ-3, ఇతర సమస్యలు 36 మొత్తం 86 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయసాధనకు కృషిచేయాలి

### సిపి అనురాధ


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న సిపి డా॥అనురాధ

**సిద్దిపేట రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో అమరులైన పోలీసువీరులను సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని సీపీ డా॥అనురాధ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో భాగంగా సీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అమరుల అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలు కాపాడవచ్చునని తెలిపారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. రక్తదానంతో ఆరోగ్యానికి ఎలాంటి హాని జరగదన్నారు. రక్తదానం చేసిన పోలీసు అధికారులను, యువకులను అభినందించారు. ఈ సందర్భంగా 62 యూనిట్ల రక్తాన్ని సేకరించి సిద్దిపేట ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు అందజేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు మల్లారెడ్డి, సుభాష్‌చంద్రబోస్, మధు, సుమన్‌కుమార్, కిరణ్, శ్రీధర్, శ్రీధర్‌గౌడ్, వాసుదేవ రావు, ఉపేందర్, ప్రవీణ్‌కుమార్, శ్రీను, ప్రసాద్, ధరణికుమార్, రాజేష్, విష్ణుప్రసాద్, వైద్యాధికారి అనంద్, బ్లడ్ బ్యాంకు మెడికల్ అఫీసర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక సర్వేపై అవగాహన ఉండాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 28 ప్రభాతవార్త:** సామాజిక, ఆర్థిక సర్వే ద్వారా వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదులు చేసేందుకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో సామాజిక ఆర్థికసర్వే నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి రోజు సర్వే అనంతరం వివరాల డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధం చేయాలని తెలిపారు. పర్యవేక్షకులకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమం అనంతరం తదుపరి పర్యవేక్షకులు మండల స్థాయిలో సర్వేలో పాల్గొననున్న ఎన్యూమరేట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియ నిర్వహణకు ఎన్యూమరేషన్ బ్లాకులుగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 150 మందికి ఒక బ్లాక్ చొప్పున ఏర్పాటు చేశామని, ఈ సర్వే ప్రక్రియ నవంబర్ 25 వరకు పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్‌డీవో శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

# సెట్విన్ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

### రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**జహీరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ సంస్థను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు సోమవారం సెట్విన్ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా అధునాతన వసతులతో రూపొందించిన సంస్థ చైర్మన్ కార్యాలయాన్ని చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డితో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సెట్విన్ పురోభివృద్ధిపై చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల్‌రావుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ, ట్రాన్స్‌పోర్ట్, ట్రేడింగ్ ద్వారా ఆదాయాన్ని సమకూర్చే విధంగా తన వంతు సహకారం అందిస్తామన్నారు. నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జంట నగరాల్లో నిరుద్యోగులకు శిక్షణ అందించి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 1978లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి సెట్విన్ సంస్థను స్థాపించినట్లు గుర్తు చేశారు. జంట నగరాలతోపాటు సెట్విన్ మినీబస్సు సర్వీసులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించే కార్యక్రమానికి రవాణ శాఖపరంగా సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎలక్ట్రిక్ ఈ ఆటో సేవలను సెట్విన్ ద్వార అందించడంతో పాటు మహిళలకు ఉపాధి అవకాశాల కల్పనకు సహకరిస్తామన్నారు. సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ సెట్విన్ సేవలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలో జహీరాబాద్, జడ్చర్ల, హుస్నాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో సెట్విన్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించనున్నామన్నారు.రాబోయే రెండేళ్లలో 50 శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతి సంవత్సరం 25 వేల మంది నిరుద్యోగు యువతకు శిక్షణ అందించి వారు ఉపాధి పొందేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సెట్విన్ అకౌంట్స్ అధికారి సురేష్ బాబు, మేనేజర్ అబ్దుల్‌మోయిజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా జాతీయ రహదారి పనులు...!?

### అసంపూర్తి పనులతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు.. మంత్రి ఆదేశాలను లెక్కచేయని కాంట్రాక్టర్


రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి అస్తవ్యస్తమైన జాతీయ రహదారి దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్త** ఎల్కతుర్తి నుంచి సిద్దిపేట వరకు జరుగుతున్న జాతీయ రహదారి పనులు హుస్నాబాద్ మండలంలోని పందిల్ల నుండి కోహెడ మండలం సముద్రాల వరకు అస్తవ్యస్తంగా జరుగుతున్నారు. ఈ రహదారి నిర్మాణంలో కాంట్రాక్టర్లు అలసత్వంవల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక శాసనసభ్యులు, రవాణా బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిరోజుల క్రితం క్యాంపు కార్యాలయంలో అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించి ఆదేశాలు జారీ చేసినా వారు పట్టించుకున్న పాపాన పోలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పనితీరు పట్ల హుస్నాబాద్ నుండి కోహెడ మండలం సముద్రాల వరకుఉన్న ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలు హైదరాబాద్ వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారి కావడంతో ఎప్పుడూ రద్దీగానే ఉంటుంది. మూడు నాలుగు నెలల క్రితమే ఇక్కడ పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ ఉన్న రోడ్డును యంత్రాల సహాయంతో తొలగించి అందులో అక్కడక్కడ కంకర, మట్టిని పోసి ఒదిలేయడంతో అటుగా వెళ్తున్న వాహనదారులు ఎండకు లేస్తున్న దుమ్ముతో పాటు వర్షాలు పడినప్పుడు బురదతో ఇబ్బందులు పడుతుండగా టైర్లు పాడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక హుస్నాబాద్‌లో రహదారి విషయానికి వస్తే బతుకమ్మ పండగ ముందే పనులను ప్రారంభించినప్పటికి ఒకవైపు రోడ్డును పూర్తి చేయడం మరో వైపు ఇప్పుడిప్పుడే ప్రారంభిస్తుండడంతో వాహనాలు ఒకే వైపు నుండి నడుస్తుండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయితే నిర్మాణ పనుల్లో రోడ్డు మధ్యలో ఉన్న సెంట్రల్ లైటింగ్ విద్యుత్ తొలగించడంతో రాత్రి సమయంలో విద్యుత్ ద్వీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజితవెంకన్న, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్ గౌడ్ సంబంధిత అధికారులతో సమీక్ష ఏర్పాటు చేసి ప్రజలు ఇబ్బందులు పడకుండా పూర్తి స్థాయి రోడ్డుతోపాటు మురుగు కాలువలు, విద్యుత్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించినా ఫలితం కనిపించడం లేదు. అయితే ఈ విషయంలో కాంట్రాక్టర్‌ను నిలదీసే సామాన్యులపై పరువు నష్టం కేసులు వేస్తామని చెప్పి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితుల ద్వారా అందిన సమాచారం మేరకు తెలుస్తోంది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ జాతీయ రహదారి ఈఈలు స్పందించి రోడ్డు త్వరగా పూర్తయ్యేలా కృషి చేయడంతో పాటు పనుల్లో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు వేడుకుంటున్నారు.

## అల్లాదుర్గం పిహెచ్‌సిలో 24 గంటల సేవలు

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

**అల్లాదుర్గం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కొనసాగుతున్న పిహెచ్‌సిలో త్వరలో రౌండ్ ద క్లాక్‌గా(24 గంటలు) వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రకటించారు. మండలంలో పెండింగ్‌లోఉన్న పోలీసు సర్కిల్ కార్యాలయం, ఐసిడిఎస్, పంచాయితీ రాజ్ డిప్యూటీ కార్యాలయాలతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల నూతన భవన నిర్మాణాలకు అనువైన ప్రభుత్వ స్థలాలను వెంటనే పరిశీలించాలని మెదక్ ఆర్‌డిఓ రమాదేవికి మంత్రి ఆదేశించారు.

## వరిపడుగకు నిప్పు

**చిన్నశంకరంపేట, అక్టోబరు 28,ప్రభాతవార్త:** గుర్తు తెలియని దుండగులు వరి పగుగకు నిప్పు పెట్టిన సంఘటన మండల పరిధి గజగట్లపల్లిలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన తాడెపు శోభ ఎకరన్నర పొలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుంది. ఆదివారం ఉదయం కూలీలను పెట్టి వరి పంటను ఒకదగ్గర పెట్టించింది. అర్ధరాత్రి సమయంలో వరిపడుగు చుట్టూ గడ్డివేసి గుర్తుతెలియని దుండగులు నిప్పంటించారు. అటుగా వెళ్లిన రైతులు గమనించి మంటలను ఆర్పివేశారు. రూ. 50వేల పంట నష్టం వాటిల్లిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. గ్రామంలో కొందరిపై అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేస్తానని శోభ తెలిపింది.

## పట్టణ అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి

### ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపల్‌కు రావాల్సిన నిధుల మంజూరుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అధ్యక్షతనలో మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి గౌరవ అతిథిగా ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పింఛన్ల కోసం వృద్దులు, వితంతువులు అనేక ఇబ్బందులు పడుతూ పడిగాపులు కాస్తున్నారని, వారికి వార్డు అధికారులతో పంపిణీ చేయటానికి కృషి చేస్తానన్నారు. అంతేగాకాకుండా మున్సిపాలిటీకి రావాల్సిన నిధుల విషయమై ఉన్నాతాధికారులతో చర్చించి వెంటనే విడుదల చేసేందుకు కృషేస్తానని ఆమె తెలిపారు.అదేవిధంగా తాగునీటి సమస్యలను తీర్చేందుకుగాను రెండు నూతనంగా వాటర్ ట్యాంక్ల నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేసి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే సునీతారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ లోవివిద అభివృద్ధి పనులు, మంచినీటి సరఫరా, వీదిదీపాలు నిర్వహణ తదితర అంశాలను వారు తీర్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్‌చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు మున్సిఫల్ కమీషనర్ రామకృష్ణారావు,వైస్ చైర్మన్ నహిమొద్దీన్, అన్ని వార్డు లకౌన్సిలర్‌లు, మున్సిఫల్ మేనేజర్ మధుసూదన్, మున్సిఫల్ సిబ్బంది తదితదరులుపాల్గొన్నారు.

# ఎఐఎస్ అధికారులు ఉద్యోగంలో రాణించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 28 ప్రభాతవార్త:** ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు ఉద్యోగ జీవితంలో మంచిగా రాణించి ప్రజల మన్ననలు పొందాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో జిల్లాలో 26 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందం 8 రోజుల పర్యటన ముగింపు సమావేశంలో కలెక్టర్ రాహుల్‌రాజ్ సమీక్షించారు. క్షేత్రస్థాయిలో నేర్చుకున్న అంశాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులకు కలెక్టర్ రాహుల్ రాజ్ తగు సూచనలు చేస్తూ ఉద్యోగి జీవితంలో చదువు ఒక భాగం అని, క్షేత్రస్థాయి అనుభవాలు ఉత్తమ పాలనను అందిస్తాయని, క్షేత్రస్థాయి మీరు నేర్చుకున్న ప్రతి అంశాన్ని సరికొత్త అనుభూతిని ఇస్తుందన్నారు. మెదక్ జిల్లాలోని మనోహరాబాద్ మండలం కూచారం, తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామం, నర్సాపూర్ పరిధిలోని అవెంచ గ్రామం, రామాయంపేట పరిధిలోని డి.ధర్మారం గ్రామాల్లో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన పెంపొందించుకోవడం గురించి జిల్లాకు రావడం జరిగిందని చెప్పారు. జిల్లా పర్యటన ముగిసిందని తెలిపారు. విద్యా, వైద్యం, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, ఉద్యానవనం, పథకాల తీరు, ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవడం చాలా సంతోషమని అన్నారు. మెదక్ జిల్లా క్షేత్రస్థాయి పర్యటన ఎంతో సంతృప్తి ఇచ్చినందని ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు తెలిపారు. అనంతరం ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులను మెమెంటోలు శాలువాలతో జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో శ్రీనివాసరావు, డీపీవో యాదయ్య, శంకర్, సంబంధిత ఎంపీడీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

## పశుగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** పశువుల సమగ్ర సమాచారం అందించి పశుగణన రంగ పథకాల రూపకల్పనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి రైతులకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం 21వ అఖిల భారత పశుగణన తెలంగాణ పోస్టర్‌ను పశుసంవర్ధకశాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 అక్టోబర్ 2024 నుంచి 28 ఫిబ్రవరి 2025 వరకు 4 నెలలు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారులు ఇంటింటికి తిరిగి పశువుల వివరాలను సేకరిస్తారని తెలిపారు.ఈ సేకరణలో పశువులతో పాటు పందులు, కుక్కలు, కోళ్ల వివరాలను సైతం సేకరిస్తారని తెలిపారు. పశుగణన పూర్తిచేసిన తర్వాత వాటి సంఖ్య ఆధారంగా వ్యాక్సిన్లు, సబ్సిడీ దాన, ఇతర పథకాల రూపకల్పన ప్రభుత్వానికి సులభంగా అవుతుందాన్నరు. ప్రతి ఒక్కరూ తమ వద్దకు వచ్చే పశుగణన అధికారులకు పశువుల వివరాలను అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డిఆర్వో నాగరాజమ్మ, పశుసంవర్ధకశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ఆదనపు కలెక్టర్‌గా మంచు నగేష్

**సంగారెడ్డి బ్యూరో అక్టోబరు 28, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా ఆదనపు కలెక్టర్‌గా మంచు నగేష్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ల బదిలిలలో భాగంగా వనపర్తి జిల్లా ఆదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మంచు నగేష్‌ను మెదక్ ఆదనపు కలెక్టర్(రెవెన్యూ) బదిలిచేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మెదక్ ఆదనపుకలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లును వనపర్తి అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా బదిలిచేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. మెదక్ ఆదనపు కలెక్టర్‌గా బదిలీఅయిన మంచు నగేష్ గతంలో సంగారెడ్డి అర్డీఓగా,ఇంచార్చి డిఆర్‌ఓగా బాద్యతలు నిర్వహించారు.

## కల్తీ లేని ఆహారాన్ని అందించాలి : కలెక్టర్


కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకుంటున్న సునీత

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసే క్యాంటిన్ నిర్వహణపై ఇచ్చిన శిక్షణను హుస్నాబాద్ మండలంలోని పోతారం(ఎస్) గ్రామానికి చెందిన మహిళా సంఘ సభ్యురాలు బొమ్మగాని సునీతహరిబాబు 10 రోజుల శిక్షణను సోమవారం పూర్తి చేసుకోగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళకు కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి సర్టిఫికెట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారు పొందిన శిక్షణ ద్వారా వచ్చిన నైపుణ్యంలో క్యాంటిన్ ఏర్పాటు చేసుకుని మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించడంతోపాటు ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. మహిళలు అర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకువచ్చిన మహిళా శక్తి కార్యక్రమం ద్వార మహిళలు వ్యాపారాలు చేసుకోవాలన్నారు. శిక్షణ తీసుకున్న మహిళలు క్యాంటిన్‌కు వచ్చే వినియోగదారులకు కల్తీలేని ఆహారాన్ని అందించాలని సూచించారు.

## ప్రజావాణిలో ధరణి సమస్యకు పరిష్కారం

### -9 ఏళ్ల తర్వాత వారసులకు పట్టా పాసుపుస్తకాలు

**మనూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, ధరణి పోర్టల్‌లో మాడ్యూలలో సమస్యల కారణంగా సంవత్సరాల తరబడి గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల సమస్యలు నోచుకోక అవస్థలు పడుతున్న ఉదంతాలకు ప్రజావాణి పరిష్కారం చూపించింది. రాష్ట్ర ప్రభుత్వం ధరణి సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించి తమ సమస్యలను కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిష్కరించాలని లబ్దిదారులు ఆనందం వ్యక్త చేస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే...మండల పరిధిలోని దవ్వూరు గ్రామానికి చెందిన సుశీల 9 సంవత్సరాల క్రితం మృతిచెందగా తన పేరున ఉన్న సర్వే నంబర్ 36/ఏ ఏ/3 మూడులో 0.15 ఎకరాల వ్యవసాయ భూమి ఇద్దరు వారసులు అమృత్, ప్రేమ్‌కుమార్‌లపై మార్పిడి కోసం తహసీల్దార్‌కు అప్పట్లోనే దరఖాస్తు చేసుకున్నారు. పేరు మార్పిడి పూర్తికావాల్సి ఉన్నా అధికారుల నిర్లక్ష్యం, చట్టపరమైన వ్యవహారాలు, భూమి పంపకాల్లో పారదర్శకత కోసం పాటించాల్సిన విధానాల కారణంగా 9 సంవత్సరాలు బాధ్యులు ఎదురు చూడాల్సి వచ్చింది. ప్రజావాణిలో చేసుకున్న దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి పేరు మార్పడికి సై అన్నారు. రెవిన్యూ అధికారులు 699, 700 ఖాతాలలో పేరు మార్పిడి చేసి పట్టాదారు పాసుపుస్తకాలను అమృత్, ప్రేమ్‌కుమార్‌లకు అందచేశారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**చిన్నశంకరంపేట, అక్టోబరు 28,ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. జీవో 371 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయకుండా ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని ఆరోపించారు. రెండు డీఎలను ఇస్తానని చెప్పి ఒక్కదానిని ప్రకటించడం సరికాదన్నారు. స్థానికత కోల్పోయిన ఉపధ్యాయులకు వెంటనే సోంత జిల్లాకు బదిలిలను చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ మన్నన్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో శ్రీహరి, మహేష్, ఆంజనేయులు, మాధవి, ప్రమోద్, నరేందర్, ఉమాకాంత్, శ్రీనివాస్, మంగ,రాణి, రాకేష్,లక్ష్మీలు పాల్గొన్నారు.


తహసీల్దార్ మన్నన్‌కు వినతి పత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

## ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిని కలిసిన కొలన్ హన్మంత్‌రెడ్డి



మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న హన్మంత్‌రెడ్డి

**పేట్ బషీరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసనమండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిని సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 129 డివిజన్‌లోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, వెంకటేష్, రజాక్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాసాని వీరేశంను కలిసిన ఆత్మకూరు నేతాజీ యువజన మండలి సభ్యులు



వీరేశంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సభ్యులు

**నిజాంపేట్, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కాసాని వీరేష్ ముదిరాజ్‌ను నేతాజీ యువజన మండలి సభ్యులు హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సత్కరించారు. ఎన్‌వైఎం ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ క్రీడలకు, క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వీరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైఎం మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్‌గౌడ్, దొంతర బోయిన భాస్కర్, సభ్యులు ఎలగందుల మహేస్, పలారం బండి మధు, మాటూరి గణేష్, యాస సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

## పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించేందుకే పదవులు

**-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా**



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు సాయిబాబా

**ముషీరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించేందుకే కాంగ్రెస్ తమ పార్టీ వారిని పక్కకు పెట్టి, కొత్తగా పార్టీలో చేరిన వారికి పదవులు కట్టబెడుతున్నారని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ ఇతర పార్టీల నుండి కొత్తగా పార్టీలో చేర్చుకుని వారికి పబ్లిక్ కమీషన్ ఛైర్మన్‌గా, ఛీఫ్ విప్‌గా, ప్రభుత్వ సలహాదారుగా పదవులు కట్టబెట్టటం చూస్తూ ఉంటే కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన శాసన సభ్యులు సమర్థులు కారా అనే అనుమానం వస్తోందన్నారు. న్యాయస్థానాల సూచనలు కూడా పట్టించుకోకుండా రాజకీయ లబ్ధికోసం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, బి.రాజు పాల్గొన్నారు.

## లిడ్‌క్యాప్ సంస్థను సిఎం రేవంత్‌రెడ్డి కాపాడాలి



సమావేశంలో అభివాదం చేస్తున్న మాదిగ సంఘాల నేతలు

**సైఫాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త:** చర్మకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న లీడ్‌క్యాప్ సంస్థ అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని లీడ్‌క్యాప్‌ను సిఎం రేవంత్‌రెడ్డి సందర్శించి అభివృద్ధి చేయాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి దేవని సతీష్‌మాదిగ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, వివిధ జిల్లాల్లో కోట్లాది రూపాయల విలువగల ఆస్తులను రక్షించాలని ఆయన కోరారు. తెలంగాణ మాదిగ చర్మకారుల రాష్ట్ర సంఘాల జెఎసి ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం లీడ్‌క్యాప్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా మూసివేసేందుకు ప్రయత్నించిందని ఆయన ఆరోపించారు. సిఎం లీడ్‌క్యాప్ పునరుద్దరించేందుకు తగినన్ని నిధులు కేటాయించాలని, లీడ్‌క్యాప్‌కు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, పాలక మండలిని నియమించాలని, అభివృద్ధికి 2 వేల కోట్లు కేటాయించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఉమ్మడి పది జిల్లాల చర్మకారులకు లీడ్‌క్యాప్ ద్వారా శిక్షణ పొందిన వారిని లెదర్ పరిశ్రమలో నియమించాలని ఆచప విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి జెఎసి కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా పలు సంఘాల నాయకులు చింత స్వామి, మేరి కుమారిమాదిగ, విజయ్ ఆర్య, జన్ను జకరయ్య, సంగీతపు రాజలింగం, నల్లబాబు, పోకల కిరణ్‌మాదిగ, పాలడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రూప్‌బజార్ టిఎస్‌డిపిసిఎల్ ఎ.డి.ఇ గా శిరీష

**అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలంటే వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించాలని ట్రాన్స్‌కో ట్రూప్‌బజార్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పదవి భాద్యతలు చేపట్టిన శిరిష తెలిపారు. ట్రూప్‌బజార్ ఎడిఇ గా కొనసాగిన శ్రీనివాసు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కార్పొరేట్ కార్యాలయం ఎడిఇ కొనసాగిన శిరిష ఎడిఇగా బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రూప్‌బజార్, పుత్లీబౌలి, సుల్తాన్‌బజార్ సెక్షన్ల పరిధిలోని వినియోగదారులు సకాలంలో తమ విద్యుత్ బిల్లులతోపాటు బకాయిలను చెల్లించాలని కోరారు. విద్యుత్ పరంగా ఎలాంటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రధాన వ్యాపార కేంద్రాలైన కోఠి, సుల్తాన్ బజార్, బడిచౌడి, ట్రూప్‌బజార్ ప్రాంతాలల్లో అంతేకాకుండా దీపావళి పండుగను పురస్కరించుకుని వ్యాపారులకు, గృహ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు గాను ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# సదర్ సమ్మేళనం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయం

**బేగంపేట అక్టోబరు 28, ప్రభాతవార్త**

సదర్ సమ్మేళణం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషకరమని, యాదవుల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉంటుందని కట్టెల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేసారు. సోమవారం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని కట్టెల శ్రీనివాస్ యాదవ్ నివాసంలో యాదవులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కట్టెల శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ... మాజీమంత్రి కేటీఆర్ బావమరిది ఇంట్లో పార్టీ జరుగుతున్న వార్త తెల్సుకుని పోలీసులు అక్కడికి విచారణకు వెళ్లారని, ఈ సమయంలో ఆ నియోజకవర్గానికి సంబంధంలేని ఎమ్మెల్యేలు అక్కడికి వెళ్లి పోలీసు విచారణను అడ్డుకోవడం సరైన చర్య కాదన్నారు. కేటీఆర్ ఇంకా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉన్నారని, అది తప్పు అని కట్టెల అన్నారు. హైడ్రాను కూడా బీఆర్ఎస్ రాజకీయం చేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని మూసి సుందరీకరణ పేరుతో అభివృద్ధికి కృషి చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డు కోవడం దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేస్తామంటూ ప్రకటించి మోసం చేసిందన్నారు. హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీకి ఒక చరిత్ర ఉందని, అభివృద్ధిని అడ్డుకుంటే బీఆర్ఎస్ నేతలను ఇళ్ల నుంచి బయటకు రాకుండా అడ్డుకుంటామని కట్టెల హెచ్చరించారు. అంకిత భావంతో హైదరాబాద్ నగర అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైన బీఆర్ఎస్ నేతలు అవాకులు చవాకులు పేలితే తాము చూస్తూ ఊరుకోబోమని ఆయన ఘాటుగా హెచ్చరించారు. తెలంగాణా ఉద్యమ కారులను బీఆర్ఎస్ ఎలా మోసం చేసిందో ప్రజలు గుర్తించి వారికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. పోలీసులు తమ విచారణను చేసుకోకుండా బీఆర్ఎస్ నేతలు అడ్డుపడటం దారుణమైన చర్య అన్నారు. రానున్న రోజుల్లో వారికి తగిన గుణపాఠం చెబుతామని కాంగ్రెస్ నాయకులు కట్టెల శ్రీనివాస్‌యాదవ్ హెచ్చరించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి వారు పాలాభిషేకం చేసారు. భవిష్యత్‌లో అంతర్జాతీయ యాదవ్ సమ్మేళణం ఏర్పాటుకు అడుగులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ గౌస్, యాదవ సేన ప్రతినిధులు నీలం శ్రీనివాస్ యాదవ్, పెంద్యం శ్రీనివాస్‌యాదవ్, మెరుగు శ్రీనివాస్‌యాదవ్, మల్లేష్ యాదవ్, దేగల శ్రీనివాస్‌యాదవ్, బోయిన కిషన్ యాదవ్, నాగుల శ్రీనివాస్ యాదవ్, హనుమంతరావు యాదవ్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చిత్రపటానికి యాదవసేన ఆధ్వర్యంలో పాలాభిషేకం చేస్తున్న కట్టెల తదితరులు.

# సెట్విన్ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల అండ : మంత్రి పొన్నం ప్రభాకర్

**చార్మినార్, అక్టోబరు 28 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పాతబస్తీ హైదరాబాద్ పురానీహవేలీలో ఉన్న సెట్విన్ సంస్థను సోమవారం ఆయన సందర్శించారు. అధునాతన వసతులతో రూపొందించిన సెట్విన్ సంస్థ ఛైర్మన్ నూతన కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సెట్విన్ ఛైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, వాటిపురోగతి, ఇతర అంశాలను ఛైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి, సెట్విన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణు గోపాల్ రావుతో కలిసి మంత్రి సమీక్షించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ, ట్రాన్స్‌పోర్ట్, ట్రేడింగ్ ద్వారా ఆదాయాన్ని సమకూర్చే విధంగా తన వంతు సహకారం తప్పకుండ ఉంటుందని తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు కోసం 1978లో ఏర్పాటు చేసిన సెట్విన్ సంస్థను బలోపేతం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన తెలియజేశారు. ప్రధానంగా జంట నగరాలతో పాటు సెట్విన్ మినీ బస్సు సర్వీసులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడ విస్తరించే కార్యక్రమానికి తన శాఖ పరంగా అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఎలక్ట్రిక్ ఈ ఆటో సేవలను సెట్విన్ ద్వారా అందించటంతో పాటు మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనకు సహకరిస్తామని ఆయన తెలియజేశారు.





సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

సెట్విన్ ఛైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కొత్తగా జహీరాబాద్, జడ్చెర్ల, హుస్నాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాలలో ఐదు సెట్విన్ కేంద్రాలను ప్రారంభించనున్నామని, రాబోయే కాలంలో దాదాపు యాభై సెట్విన్ శిక్షణ సెంటర్లను నెల కొల్పనున్నామని తెలిపారు. సెట్విన్ సంస్థ ఎండి కె.వేణు గోపాల్ రావు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి సెట్విన్ కృషి చేస్తున్నదని, ప్రతీ సంవత్సరం 25 నుంచి 30 వేల మంది యువతీ, యువకులకు సెట్విన్ పలు కోర్సులలో శిక్షణ ఇస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఏఓ సురేష్ బాబు, మేనేజర్ అబ్దుల్ మొయిజ్‌తో పాటు సెట్విన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పాతబస్తీ దూద్‌బౌలి, లలితాబాగ్, ముస్తాఫానగర్‌లకు బస్సులు పునరుద్దలించాలి

**చార్మినార్, అక్టోబరు 28 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలోని దూద్‌బౌలి, లలితాబాగ్, అరుంధతీ కాలనీ, ముస్తాఫానగర్, ఇందిరానగర్ ప్రాంతాలకు ఆర్‌టిసి బస్సులను తిరిగి పునరుద్దరించాలని పాతనగరం వాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పాతనగరం దూద్‌బౌలి నుంచి ప్రతీ రోజు వేలాది మంది ప్రజలు పలురకాల పనుల మీదు నగరంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారు. వందలాది మంది విద్యార్థులు సిటీలోని పాఠశాలలలో చదువుచున్నారు. కాగా గతంలో దూద్‌బౌలి నుంచి సికింద్రాబాద్ వరకు 8డి, హయత్‌నగర్ వరు 72, కోఠి వరకు 73, సనత్ నగర్ వరకు 9 నెంబర్ల గల ఆర్టీసీ బస్సులు నడుస్తుండేవి. ప్రస్తుతం దూద్‌బౌలి నుంచి నగరంలోకి ఒక్క బస్ కూడ తిరగకపోవటంతో దూద్‌బౌలి ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. దూద్‌బౌలికి బస్సు సౌకర్యంలేనందును ప్రజలు పురానాపూల్, మూసాబౌలి వరకు నడుచుకుంటు వెళ్లి అక్కడ నుంచి బస్సులు ఎక్కి ప్రయాణం చేస్తున్నారు. బస్సులు లేనందున ఆటో వాలాలు ఎక్కువ డబ్బులు వసూళ్లు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఆర్టీసీ అధికారులకు బస్సులు వేయాలని పలు మార్లు వినతి చేసినప్పటికి ఫలితం లేకపోయిందని ప్రజలు తమ విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. చార్మినార్ నుంచి తీగలకుంట, ముస్తాఫానగర్ ప్రాంతాలకు 70ఎ నెంబరు బస్సులు నడుస్తుండేవి, ఈప్రాంతాలకు కూడ ఆర్టీసీ బస్సులు నడవటం లేదు. ఉప్పుగూడ నుంచి దిల్‌షుక్‌నగర్‌కు 72బి, అరుంధతీ నగర్ నుంచి కోఠికి 75ఎ, లలితాబాగ్ నుంచి కోఠికి 67ఎల్ నెంబర్లు గల బస్సులు తిరుగుతుండేవి. ఈ బస్సులు నడిచే సమయంలో పాతనగరం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేది. ప్రస్తుతం పాతబస్తీకి ఈ నెంబర్లు గల బస్సులను నిలిపి వేయటంతో పాతబస్తీ వాసులు నానా అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళల్లో ప్రజలు ఇండ్లకు చేరుకునే సమయంలో నానా అవస్థలు పడుతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హైదరాబాద్ పాతనగరంలోని పలు ప్రాంతాలకు నిలిపి వేసిన 8డి.72,73,9,70ఎ,72బి,75ఎ,76ఎల్ నెంబర్లు గల ఆర్టీసీ బస్సులను తిరిగి పునరుద్దరించి యధావిధిగా నడిపించాలని పాతబస్తీ ప్రజలు కోరుతున్నారు.

# అమోయ్‌కుమార్ తీరుతో మాకు తీవ్ర అన్యాయం

**-మధురానగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్**

**హైదరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

అబ్దుల్లాపూర్ మెట్ మండలం తట్టిఅన్నారంలోని పలు సర్వేనెంబర్లలో 1980 లో వెలిసిన మధురానగర్ వెంచర్స్‌లో తాము ప్లాట్లు కొనుగోలు చేశామని తమ ప్లాట్లను మాజీ కలెక్టర్ అమయ్‌కుమార్ ఓబిల్డర్ కంపెనీపై పేరును మార్చి తమకు తీవ్ర అన్యాయం చేశారని మదురానగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఆరోపించారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ్యులు అంజనేయులు, సత్యనారాయణ మాట్లాడారు. మద్దిసత్యనారాయణ, బాల్‌రెడ్డి, అచ్చిరెడ్డి నుంచి జిపిఏ హోల్డర్ అయిన ఎంవీరంగాచారి ప్లాట్లు చేసి దశలవారీగా విక్రయించారని ఈప్లాట్లను తాము కొనుగోలు చేశామన్నారు. తమ వద్ద అన్ని డ్యాక్యుమెంట్లు ఉన్నాయని, తీరా ధరణి వచ్చిన తర్వాత తమ ప్లాట్లు ఉన్న భూమిని బిల్డర్స్ కంపెనీ పేరు అప్పటి కలెక్టర్ అమయ్‌కుమార్ మార్చి తమకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. కనీసం తమ డాక్యూమెంట్లను కూడా పరిశీలించకుండా ఏకపక్షంగా వ్యవహరించారని వివాదాస్పంద ఈభూమనికి గుట్టుగా కట్టబడెట్టి వారి నుంచి పెద్దఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపించారు. కలెక్టర్ చర్యలు వల్ల ప్రస్తుతం ఆభూమిలోకి తాము వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటచర్ చుట్టూ ప్రైవేట్ సైన్యాన్ని మోహరించి భూమిలోకి ఎవరూ రాకుండా అడ్డుకుంటున్నారని ప్రస్తుత మంత్రి, మాజీ మంత్రి తాలూక అని చెప్పి తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత





తప్పిపోయిన బాలుడిని తల్లి తండ్రులకు అప్పగిస్తున్న ముషీరాబాద్ సీఐ రాంబాబు

**ముషీరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

ఆడుకుంటూ తప్పిపోయిన బాలుడిని ముషీరాబాద్ పోలీసులు కొద్ది గంటలలోనే తల్లి తండ్రులకు అప్పగించటంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. ముషీరాబాద్ సీఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్‌కు చెందిన మహ్మద్ తాజుద్దీన్ కు తకీ అహ్మద్ (3) అనే బాబు ఉన్నాడు. తాజుద్దీన్ కుటుంబం భోలక్‌పూర్‌లో బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉండటంతో ఆదివారం భోలక్‌పూర్ వచ్చారు. ఆదివారం సాయంత్రం తకీ అహ్మద్ బయట ఆడుకుంటూ ఎటో వెళ్లిపోయాడు. తకీ అహ్మద్ కనిపించకపోవటంతో కంగారుపడిన కుటుంబసభ్యులు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాజుద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బాబు చిక్కడపల్లిలో రమాదేవి అనే మహిళ వద్ద ఉన్నట్లు గుర్తించారు. భోలక్‌పూర్‌లో ఏదో షాపింగ్‌కు వచ్చి వెళ్తున్న రమాదేవికి బాబు రోడ్డుపై ఒంటరిగా కనిపించటంతో తప్పిపోయాడని గ్రహించి, చుట్టుపక్కల విచారించినా ఫలితం లేకపోవటంతో ఇంటికి తీసుకువెళ్లిందని సమాచారం. సోమవారం ఉదయం రమాదేవి వద్ద నుండి బాబును తీసుకుని తల్లి తండ్రులకు అప్పగించారు. తప్పిపోయాడని కంగారు పడుతున్న కుటుంబసభ్యులు కొద్ది గంటల వ్యవధిలోనే తమ బాబును పోలీసులు అప్పగించటంతో ఆనందం వ్యక్తం చేశారు. బాబును రమాదేవి కావాలనే తీసుకువెళ్లిందా లేదా అనే కోణంలో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతిని కలిసిన ఆకునూరి మురళి



**అత్తాపూర్ అక్టోబరు28, ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యని మర్యాద పూర్వకంగా కలిసారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలోని ఉపకులపతి కార్యాలయంలో వీరి భేటి జరిగింది. రాష్ట్రంలోని విద్యారంగానికి సంబంధించిన వివిధ అంశాలపైన వీరిరువురూ చర్చలు జరిపారు.

**విశ్వవిద్యాలయంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్**

విజిలెన్స్ అవేర్ నెస్ వారోత్సవాలలో భాగంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఉపకులపతి ఆల్దాస్ జానయ్య ఆధ్వర్యంలో భోదన, బోధనేతర సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఈ అవినీతి వ్యతిరేఖ ప్రతిజ్ఞ చేశారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**అత్తాపూర్ అక్టోబరు28, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులను సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంత్ రావు, జిల్లా అధ్యక్షుడు ఖాశీ రావు, తపస్ మండల భాద్యులు బాలకృష్ణలు పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రగనగర్‌లో ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.... మండల కేంద్రంలోని విద్యారంగ సమస్యలను, ఉపాధ్యాయులు ఆర్థిక విషయాల పట్ల 4 డిఎలు, పిఆర్‌సి అమలు చేయాలని అన్నారు. ఎన్నికల్లో ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్ని అమలు చేయాలని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేయాలని పిఆర్‌సి కమిటీ నివేదికను వేగవంతం చేసి త్వరగా అమలు చేయాలన్నారు. లేనిచో మహా ధర్నాకు పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# యువకుడి దారుణ హత్య

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

సోమవారం తెల్లవారు జామున ఓ యువకుడిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేసిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ సిఐ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్ కుమార్ (21) హైదరాబాద్‌కు వలసి వచ్చి ఓ కంపెనీలో పనిచేస్తూ పంచశీల కాలనీలో నివాసం ఉంటున్నాడు. గుర్తు తెలియని దుండగలు రాజ్ కుమార్‌ను సమీపంలోని అటవి ప్రాంతంలోకి తీసుకెల్లి గొంతు, వీపుపై కత్తితో పొడిచి హత్య చేశారు. స్థానికులు మృతదేహాన్ని గమనించి 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. బాలానగర్ పోలీసులు సమాచారం అందుకుని వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోలీసులు పరిశీలించగా గొంతు, వీపుపై కత్తిపోట్లు ఉండడంతో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ ద్వారా ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది

**-బిఆర్ఎస్ నేత రవీందర్‌యాదవ్**

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజమెత్తారు. సీయం రేవంత్‌రెడ్డి హాయాంలో రాష్ట్రంలో అశాంతి, అభద్రత రాజ్యమేలుతుందని ఆయన మండిపడ్డారు. అన్యాయంగా ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందన ఆయనను అడ్డుకునేందుకు కేసులతో భయపెట్టడాన్ని ఆయన మీడయా ముఖ ంగా తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి అక్రమాలను బీఆర్ఎస్ అడ్డుకుని తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎక్కడ అక్రమ అరెస్టులు జరగలేదన్నారు. హైదరాబాద్‌లో ఏనాడు 144 సెక్షన్‌ను విధించలేదన్నారు. రేవంత్‌రెడ్డిపాలనలో ప్రస్తుతం 144 విధించారన్నారు. ఇదేనా ప్రజాపాలనా అని ప్రశ్నించారు. ఆంక్షలతో నిర్భదించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పోలీసులను, వారి భార్యలను రోడ్డు ఎక్కేలా చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని ఆయన ఎద్దేవా చేశారు. సచివాలయంలో సెక్యూరిటీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని తొలగించటం అన్యాయమన్నారు. కనీసం వాట్సప్ కూడా స్వేచ్ఛగా ఉపయోగించే పరిస్థితి లేకుండా ఆంక్షలు పెట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రజాపాలనని గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్‌పార్టీకి, స్వేచ్ఛ లేకపోవడమే ప్రజాపాలనా అంటూ ప్రశ్నలు సంధించారు. ప్రతి రంగాన్ని రేవంత్‌రెడ్డి దెబ్బతీశారన్నారు. దేశంలోనే నెంబరు 1 గా ఉన్న తెలంగాణను సర్వనాశనం చేసేలా నియంత పోకడలు అవలంభిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ప్రజలు తిరగబడి తరిమే పరిస్థితులు కొనితెచ్చుకుంటున్నారని ఆయన హచ్చరించారు.

## ఆర్ఎంసి ప్లాంట్లను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి



మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని జనావాసాల మధ్య ఉన్న ఆర్ఎంసి ప్లాంట్లను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

**నార్సింగి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో జనావాసాల మధ్య ఉన్న ఆర్ఎంసి ప్లాంట్లను తొలగించాలని కోరుతూ సోమవారం స్థానికులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ ముదిరాజ్, రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ రేయింబవళ్లూ నడుస్తున్న ఆర్ఎంసి ప్లాంట్ల నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళితో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ ప్లాంట్లకు వచ్చే భారీ వాహనాల రాకపోకలతో రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయని, ప్రజల పాలిట గుదిబండగా మారిన ఆర్ఎంసి ప్లాంట్లను తొలగించాలని కోరామని తెలిపారు. అలాగే మైహోం అవతార్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిగ్నళ్లను ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రంను అందించినట్లు వివరించారు. వినతిపత్రం అందుకున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పందిస్తూ వీలైనంత త్వరగా మీ సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఎమ్మెల్యే స్పందన పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

## అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా మధుకర్ రాజ్ సేవలు మరువలేనివి

**-ఓ.యూ విసి ప్రొ. కుమార్ మొలుగారం**





పదవీ విరణమణ పొందిన మధుకర్ రాజ్‌ను సన్మానిస్తున్న ఎన్జీవోస్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ చిత్రంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ

**తార్నాక, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా మధుకర్ రాజ్ చేసిన సేవలు మరువలేనివని ఓ.యూ వీసీ ప్రొ. కుమార్ మొలుగారం పేర్కొన్నారు. ఎన్జీవోస్ స్టాఫ్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై.మధుకర్ రాజ్ పదవీ విరమణ సందర్భంగా ఓ.యూ నాన్‌టీచింగ్ హోంలో అభినందన సభను నిర్వహించి మధుకర్ రాజ్‌ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వీసీ కుమార్ మొలుగారం, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ హాజరై మధుకర్‌రాజ్‌ను సత్కరించారు. అదేవిధంగా గౌరవ అతిథిగా మాజీ వీసీ సిహెచ్.గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. టీజీఈజేఏసీ ఛైర్మన్ జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్‌జీవో ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, తుంతియా, ఎన్జీవోస్ అధ్యక్షులు బియాని జ్ఞానేశ్వర్ పాల్గొని మధుకర్ రాజ్ ఓ.యూకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ యూనియన్ నాయకులు భీమయ్య, జి.శంకరయ్య, అశోక్‌కుమార్, భూమారావు, శంకరయ్య, యూసుఫ్ పాష, రాకేష్‌త, కె.రవి, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శివశంకర్, ప్రధాన కార్యదర్శి అక్బర్ బేగ్, టెక్నికల్ స్టాఫ్ అధ్యక్షులు నాగరాజారావు, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్‌తో పాటు పలువురు యూనియన్ నాయకులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్ పోటీలు





విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:**

స్పోర్ట్స్ ఫర్ ఆల్ (ఎస్ఎఫ్ఏ) ఆరవ ఎడిషన్ పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్, కరాటే, స్కేటింగ్, వాలీబాల్ ఆటల్లో టైటిళ్లు కొల్లగొట్టిన నిజాంపేట్‌లోని విజ్ఞన్స్‌బో‌ట్రీ స్కూల్ ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఆగ్రస్థానంలో హోరాహోరీగా తలపడ్డ ఫ్యూచర్‌కిడ్స్ స్కూల్ రన్నరప్ టైటిల్‌ను సొతం చేసుకుంది. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాస్కెట్‌బాల్‌లో ఉత్తమ పాఠశాలగా నిలవగా ..మేరు ఇంటర్నేషల్ స్కూల్ ఫుట్‌బాల్‌లో ఉత్తమ జట్టుగా ఎంపికైంది. కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన ముగింపు వేడుకలు అలరించాయి. క్రీడాకారులు మోగాసనాల ప్రదర్శనలతో దేశ సాంస్కృతిక వారసత్వాన్ని గౌవరించే సాంప్రదాయ భంగిమలను ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారు. అనంతరం 22 క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కబర్చిన పాఠశాలలు, వ్యక్తిగత అథ్లెట్లకు అవార్డులు అందజేశారు. కాగా ఈసంవత్సరం ఎడిషన్‌కు 920 పాఠశాలల నుంచి 23వేలమంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరంతా 22 క్రీడా పోటీల్లో పోటీపడ్డారు.

## 'సంస్కృతి సమగ్రత కోసం దేశం శ్రేయస్సు' అంశంపై సమగ్రత ప్రతిజ్ఞ



'సంస్కృతి సమగ్రత కోసం దేశం శ్రేయస్సు' అంశంపై సమగ్రత ప్రతిజ్ఞ నిర్వహించిన దృశ్యం

**హైదరాబాద్ అక్టోబరు 28 ప్రభాతవార్త:** తెలంగాణ కాలుష్యనియంత్రణ మండలి కేంద్ర కార్యాలయంలో ఉద్యోగులచే మండలి సభ్యకార్యదర్శి 'సంస్కృతి సమగ్రత కోసం దేశం శ్రేయస్సు' అంశంపై సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. సభ్య కార్యదర్శి మాట్లాడుతూ రెగ్యులేటరీ విధుల నిర్వహనలో అత్యంత జాగరూకత, పారదర్శకతతో ఉండాలన్నారు. అవినీతిని నిర్మూలించడంలో, అన్ని పిసిబి కార్యకలాపాలలో అత్యున్నత స్థాయి సమగ్రత, పారదర్శకత, సుపరిపాలనను కొనసాగించడంలో ముందుండాలన్నారు. సమాచార హక్కుచట్టం పనితీరును సమీక్షించారు. ప్రాంతీయ అధికారులు, జోనల్ అధికారులు, పిఐఓలు, ఏపీఐఓలు, పిఆర్ ఉద్యగులు పాల్గొన్నారు. బోర్డు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, ఆర్‌టిఐ చట్టం నిబంధనలను వివరించారు. సీనియర్ శాస్త్రవేత్త డబ్ల్యుజి ప్రసన్నకుమార్, బోర్డు సీఇఇ రఘు తదితరులు పాల్గొన్నారు.



నియామకం పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

## తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నర్సింలు

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పిల్లి నర్సింలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్‌రావు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని నియామకం చేసి అధ్యక్షుడిగా ఎన్నికైనా నరసింహులకు నియామక పత్రాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ నూతన జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నర్సింహులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగి నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షునికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘాన్ని మరింత పటిష్టం చేయడంతో పాటు ముదిరాజ్‌ల హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎఎంసి చైర్మన్ శ్వేత

**కొమురవెల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త :** రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని మద్దతు ధరను పొందాలని ఎఎంసి చైర్మన్ నల్లనాగుల శ్వేత అన్నారు. మండల పరిధిలోని కొమురవెల్లి, ఐనాపూర్, కిష్టంపేట, గురువన్నపేట గ్రామాలలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. సన్న వడ్లకు ప్రభుత్వం అదనంగా రూ. 500 బోనస్ అందిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎంసి, పిఎసిఎస్ డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎపిఎం, సీసీలు కృష్ణ, రమణారెడ్డి, వంగ కృష్ణ రెడ్డి, బత్తిని నరసింహులు, శ్రీనివాస్‌రెడ్డి, కనకయ్య, సౌజన్యరెడ్డి, మేడికొండ శ్రీనివాస్, స్వాములపల్లి కనకచారి, దండు రవి, తేలు నరసింహులు, మెత్కు కృష్ణ, దండు ఎల్లయ్య, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ రాజీనామా



రాజీనామా పత్రం అందజేస్తున్న ప్రసన్న హరికృష్ణ

**గజ్వేల్, అక్టోబరు 28 (ప్రభాతవార్త):** 16 సంవత్సరాలుగా జూనియర్ కళాశాలలో అధ్యాపకునిగా, మహిళా డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించిన ప్రసన్న హరికృష్ణ సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు సోమవారం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ మార్చి 2025లో ఉమ్మడి కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలిపారు. రాజకీయ నాయకులకు పునరావాస కేంద్రంగా మారిన శాసనమండలిని విద్యావంతులతో కూడిన మేధావులకు వేదికగా మార్చే దృఢసంకల్పంతో సాగుతున్న ఈ బృహత్తరకార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**-గజ్వేల్ ఎఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి**


మాట్లాడుతున్న వంటేరు నరేందర్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 28 (ప్రభాతవార్త):** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నరేందర్ రెడ్డి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతులను దళారులు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంబిస్తుందని,రైతులు పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధరలు పొందాలని సూచించారు. ప్రభుత్వం సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలన్నారు. అనంతరం గజ్వేల్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ నరేందర్‌రెడ్డిని, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, డైరెక్టర్లును మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్ వెస్లీ, ఏడిఏ బాబునాయక్, సూపర్వైజర్ మహిపాల్ పాల్గొన్నారు.

## ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడిగా శ్రీరాం శ్రీనివాస్

**గజ్వేల్, అక్టోబరు 28 (ప్రభాతవార్త):** సెకండరీ గ్రేడ్ టీచర్ యూనియన్ సిద్దిపేట జిల్లాశాఖ ఎన్నికలను సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌టియు జిల్లా అధ్యక్షునిగా శ్రీరాం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జోగన్నగారి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా బోడ వేణు, జిల్లా అసోసియేట్ అధ్యక్షునిగా మంజుల ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేని మధుసూదన్‌రావులు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, పెండింగ్ డిఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 317 జిఓ బాధితులు అందరికీ షరతులు లేకుండా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం

# టిపిటిఎఫ్ జిల్లా నూతన కమిటీ నియామకం

**అధ్యక్షుడిగా చిట్యాల విజయేందర్‌రెడ్డి**



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా జన రల్ కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు చిట్యాల విజయేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-26 సంవత్సరానికిగానూ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్య క్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్‌కుమార్ హాజ రయ్యారు. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కనకయ్య వ్యవహరించారు.

**జిల్లా నూతన కమిటీ...**

టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా చిట్యాల విజయేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎ.నర్సింహారెడ్డి, ఆర్.మల్లేశం, పి.పాపిరెడ్డి, ఎం.సుశీల(మహిళా ఉపాధ్యక్షురాలు)ఎం.డి. అజీజ్, బి.ప్రభాకర్,ప్రధాన కార్యదర్శిగా సుంచు నరేందర్‌లను ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా ఎ.సత్యనారాయణ, జి.శివాజీ, కె.రాంరెడ్డి, పి.సత్యకృష్ణ, బి.మంజుల(మహిళా కార్యదర్శి), జె.శ్రీనివాస్, డి.రాములు, రాష్ట్ర కౌన్సిలర్లుగా జి.తిరుపతిరెడ్డి, బి.రాజు,కె.రామస్వామి, కె.గంగాభవాని, డి.రాజయ్య, ఎం.డి. జమీర్‌మోహియొద్దీన్, గొట్టిపర్తి జానకీరాములుగౌడ్, ఎం.వజ్రమ్మ,కె.తిరుపతిలను ఎన్నుకున్నారు.

**పలు తీర్మానాలు**

ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రైవేటు విశ్వవిద్యాలయాలను అనుమతించొద్దని. జోనల్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని, ఎయిడెడ్, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలను ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని పలు తీర్మానాలు చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక గది ఉండేలా చూడాలన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాల నుంచి పిజి వరకు అందరికీ ప్రభుత్వమే ప్రమాణాలతో కూడిన సమాన విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


గేట్ ధర్నా చేస్తున్న దృశ్యం

## పాలసీ దారుల సమస్యలను పరిష్కరించాలి

**హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 28,ప్రభాతవార్త :** ఎల్ఐసి పాలసీ దారులు, ఏజెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎల్ఐసి ఏజెంట్‌లు సోమవారం కార్యాలయ లంచ్ టైంలో నల్ల బ్యాడ్జీలు ధరించి గేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీ దారులకు బోనస్ పెంచడంతో పాటు ప్రీమియంపై జీఎస్‌టిని ఎత్తివేయాలని కుదించిన లక్ష రూపాయల పాలసీని తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు. పాలసీదారులు తీసుకునే లోన్లపై సైతం వడ్డీ శాతాన్ని తగ్గించాలన్నారు.ఈ కార్యక్రమంలో లియాఫీ అధ్యక్షులు బాపురావు,ప్రధాన కార్యదర్శి వీరస్వామి, కొమురయ్య, నాగభూషణం, ప్రేమ్‌కుమార్, రాములు, రామాచారి, దామోదర్ మల్లారెడ్డి, దేవయ్య, వీరన్న, రాజు, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడి మృతి

**కొమురవెల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్‌లో చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. అదే గ్రామానికి చెందిన కిష్టయ్య అనే గీత కార్మికుడు చెట్టుపై నుంచి జారీ పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

## నేడు సీతారామాంజనేయ రైస్‌మిల్లు వేలంపాట

**కొల్చారం, అక్టోబరు 28 ప్రభాతవార్త:** ప్రభుత్వం కొన్ని నెలల క్రితం శ్రీధర్ గుప్త నుండి జప్తు చేసిన రైస్‌మిల్లు మండల పరిధిలోని వరిగుంతం గ్రామ శివారులోగల సీతారామాంజనేయ రైస్‌మిల్లును మంగళవారం వేలం వేస్తున్నట్లు తహసీల్దార్ గఫార్‌మియా అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో 11 గంటలకు సీతారామాంజనేయ రైస్‌మిల్లు వేలంపాట నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు 10 లక్షల డీడీ లేదా నగదు రూపంలో తహశీల్దార్ కార్యాలయంలో చెల్లించిన వారు వేలం పాటలో పాల్గొనడానికి అర్హులని, వేలం పాటలో పాల్గొనవచ్చని తహశీల్దార్ గఫార్ మియా తెలిపారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, అక్టోబరు 28 ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి సహకారంతో సోమవారం కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు తూర్పాటి కిష్టయ్య, పోచమ్మ దంపతుల కుమార్తె సంపూర్ణ వివాహానికి పుస్తెలు,మెట్టెలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, పోతిరెడ్డిపల్లి బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పౌర సన్మానం

**అక్కన్నపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు బదిలీలపై వచ్చిన, వెళుతున్న వారిని సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి ఐలయ్య ఆధ్వర్యంలో సోమవారం రోజున పౌర సన్మాన కార్యక్రమం నిర్వహించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఉద్యోగులంతా ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు.ఎలాంటి మచ్చ లేకుండా గ్రామానికి సేవలందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ గ్రామస్థులంతా కలిసికట్టుగా మాతో ఉన్నారని, ఎంతో సహకరించారన్నారు. అందరం కూడా కలిసిమెలసి ఉన్నామని గుర్తు చేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య,మాజీ సర్పంచులు ముత్యాల సంజీవరెడ్డి,బద్దం రాజిరెడ్డి,జనగామ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు పరుశురామ్,గంపల శ్రీనివాస్, అల్లాడి రవి, వల్లపు కొమురెల్లి, బైతి బీరయ్య, పుదరి రాజయ్య, కొడముంజ పోచయ్య, పిరల మల్లయ్య, జకబ్, వొద్దిరాల సంపత్, ఇరగాదిండ్ల కుమార్, నవీన్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉద్యోగులను సన్మానం చేస్తున్న దృశ్యం


భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి స్వాతిరెడ్డి

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**చిన్నకోడూరు, అక్టోబరు 28, ప్రభాతవార్త :** జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండల పరిధిలోని పెద్ద కోడూరు మహిళా పాలిటెక్నిక్ కళాశాలను జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి ఎన్.స్వాతిరెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో రిజిస్టర్, హాస్టల్ వసతి సౌకర్యాలను పరిశీలించారు. స్నానపు గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. కళాశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్నేహలత, సిబ్బంది ఎల్లారెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతర పోరాటం



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గోపాలస్వామి

**మిరుదొడ్డి, అక్టోబరు 28, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి అన్నారు. సోమవారం మహాసభ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కారు యేడాది కోటి ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయడం లేదన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ కేంద్ర ప్రభుత్వం కాలం గడుపుతుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు.రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని రైతు భరోసా ఇవ్వడం లేదన్నారు. రైతులకు అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని లేనియెడల ఆందోళనలు చేస్తామన్నారు. మిరుదొడ్డిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు.ప్రజా సమస్యల సాధనకోసం సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మద్దెల అంజయ్య, పాదేటి భిక్షపతి, మద్దెల శంకరయ్య, మద్దెల లక్ష్మయ్య, పాదేటి సాయిలు, సత్తిరెడ్డి, మ్యాదరి రాములు, దార రమేష్, పర్శ రాములు, మత్తవ్వ పాల్గొన్నారు.

## దేవాలయాల్లో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే

**చిన్నశంకరంపేట, అక్టోబరు 28,ప్రభాతవార్త:** దేవాలయాలు మానవుని ప్రశాంతతకు నిలయాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. సోమవారం మండలపరిధి కామారంలో నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అమ్మవారి అనుగ్రహం ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, యాదగిరి, రాంరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

## రుణాలు ఇప్పించాలి

**కొల్చారం, అక్టోబరు 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని పీఏసీఎస్‌లో రుణమాఫీ పొందిన 106 మందికి రైతులకు తిరిగి రుణాలు ఇప్పించాలని సోమవారం మెదక్ కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు రాంపూర్ సొసైటీ రైతులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్, కిష్టాపూర్ గ్రామాల రైతులు మల్లేశం గౌడ్, జంగిటి పోచయ్య, సొసైటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.


మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు


మాట్లాడుతున్న బిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు శ్రీశైలం

## పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**జగదేవ్‌పూర్, అక్టోబరు 28 (ప్రభాతవార్త):** ప్రభుత్వం వెంటనే పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మామిండ్ల శ్రీశైలం అన్నారు. సోమవారం మండల పరిధిలోని మునిగడప గ్రామంలో రైతులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు పత్తిని దళారులను విక్రయించి నష్టపోతున్నారని అన్నారు. అదేవిధంగా పత్తి కొనుగోలు మిల్లుల్లో తేమశాతం పేరుతో రైతులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. అదేవిధంగా వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను సిసిఐ కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లం రాజుకు ఘన నివాళులు

**గజ్వేల్, అక్టోబరు 28 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం కొల్గూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి, మాజీ సర్పంచ్ మల్లం రాజు కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి కర్ణాటకలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మల్లం రాజు మృతి విషయం తెలుసుకున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి కొల్గూరు గ్రామానికి చేరుకొని మల్లం రాజు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లం రాజు మృతి బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.జిల్లాలోని పలు నియోజక వర్గాల నుండి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలి

**-గజ్వేల్ సిఐ సైదా**


మాట్లాడుతున్న సిఐ సైదా

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 28 (ప్రభాతవార్త):** విద్యార్థి దశ చాలా కీలకమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే బాగుపడతారని సిఐ సైదా, ట్రాఫిక్ సిఐ మురళి పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని జ్ఞాన ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు మహిళ రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచిగా చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని సూచించారు. సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, మహిళలు, పిల్లల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ తదితర అంశాలపై విద్యార్థినిలకు వివరించారు. ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడినా డయల్ 100 లేదా షీటీమ్ వాట్సాప్ నెం.8712667434 సమాచారం అందించాలన్నారు. ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



తల్లిని కుమారునికి అప్పగిస్తున్న మర్కుక్ పోలీసులు

## తప్పిపోయిన తల్లిని కుమారునికి అప్పగించిన పోలీసులు

**మర్కుక్, అక్టోబరు 28 (ప్రభాతవార్త):** మానసిక స్థితి సరిగా లేని ఓ తల్లిని గుర్తించిన మర్కుక్ పోలీసులు సోమవారం ఆమె కుమారునికి అప్పగించారు. ఎస్ఐ దామోదర్ కథనం ప్రకారం నంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గుండమైన విమల కుమారులతో కలిసి హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో నివసిస్తుంది. ఈ క్రమంలో ఆమె మానసిక స్థితి సరిగా లేక ఐదు రోజుల క్రితం షాప్‌కు వెళ్లివస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లగా వివిధ బస్సులు ఎక్కుతూ దిగుతూ ఆదివారం సాయంత్రం మర్కుక్ మండలం పాతూర్ గ్రామానికి చేరుకుంది. ఇది గమనించిన పాతూర్ గ్రామస్తులు మర్కుక్ పోలీసులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకొని మహిళ వివరాలు తెలుసుకొని ఆమె కుమారుడు వెంకటేష్‌కు సమాచారం ఇచ్చారు.సోమవారం మర్కుక్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న వెంకటేష్‌కు ఆమెను అప్పగించారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**నర్సాపూర్ రూరల్, అక్టోబర్ 28,ప్రభాతవార్త:** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు. కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన ఎస్ శంకర్, నర్సాపూర్ మండలం చిన్న చింతకుంట గ్రామానికి చెందిన స్వామిలు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని సీఎం సహనిధికి దరఖాస్తు చేస్తున్నారు. కాగా వారికి రూ.85వేల రుపాయల చెక్కులను వారికి అందించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రాగౌడ్, యాదాగౌడ్, శేఖర్, షేక్ హుస్సేన్, సూరారం నర్సింలు, శివ, ఉమ్ల నాయక్, సురేష్‌గౌడ్, సేనాదిపతి, రవికుమార్, జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగుపతి, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు వెల్చాల ప్రభాకర్ రెడ్డి, S/o వెల్చాల రంగారెడ్డి, H.No. 1-84, చక్రంపల్లి గ్రామం, మోమిన్‌పేట్ మం. వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, సర్వే నం.32/అ విస్తీర్ణం 26 గుంటలు, గుడిమల్కాపూర్ గ్రామం, కొండాపూర్ మం., సంగారెడ్డి జిల్లా గల వ్యవసాయ భూమిని గొను రమణారెడ్డి S/o గొను చంద్రారెడ్డి, R/o. H.No. 4-1/4 కొల్లూరు గ్రామం, ఆర్.సి. పురమ్ మండలం, సంగారెడ్డి (జిల్లా) గారి నుండి కొనుగోలు చేసుటకు గాను అగ్రిమెంట్ ఆఫ్ సేల్ చేసుకోవడం జరిగింది. ఇట్టి వ్యవసాయ భూమిపై సదరు విక్రయ వ్యవహారానికి సంబంధించి ఎవరికేని ఏదైనా క్లెయిమ్ లేదా ఆక్షేపణ ఉన్నచో, తమ క్లెయిమ్‌లు లేదా ఆక్షేపణలకు మద్దతుగా నిలిచే ప్రామాణిక డాక్యుమెంట్లతో దిగువ ఇచ్చిన అడ్రస్‌కు సంప్రదించవచ్చును. ఈ ప్రకటన తేది నుండి 15 రోజుల్లో క్లెయిమ్‌లు లేదా ఆక్షేపణలు స్వీకరించబడతాయి. ఆ తర్వాత షెడ్యూలు ఆస్తి కొనుగోలు నిమిత్తం నా క్లైయింట్ ముందుకు సాగుతారు. ఆ తర్వాత ఎట్టి క్లెయిమ్‌లు, ఆక్షేపణలు స్వీకరించబడవు.

షెడ్యూల్ ఆస్తి

**దక్షిణం:** రోడ్డు
**ఉత్తరం:** కుమ్మరిపండు & రాజేందర్‌రెడ్డి భూమి
**తూర్పు:** పొరుగువారి భూమి
**పడమర:** పొరుగువారి భూమి

**ఎ. రాజేందర్ రెడ్డి**
**న్యాయవాది**
R/o. H.No.7-3 బయన్నగూడెం,
శంకర్‌పల్లి మం, రంగారెడ్డి జిల్లా,
సెల్: 9701542865


# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి**

**జగదేవ్‌పూర్, అక్టోబరు 28 (ప్రభాతవార్త):** రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తీగుల్, మునిగడప గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని, నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వసంతరావు, ఏపిఎం కిరణ్, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కొండపోచమ్మ ఆలయ మాజీ చైర్మన్ బత్తుల మల్లేశ్‌యాదవ్, నాయకులు సుధాకర్‌రెడ్డి, దయానందరెడ్డి, మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, మహిళా సమాఖ్య అధ్యక్షులు లక్ష్మి, సుజాత, బాలమణి తదితరులు పాల్గొన్నారు.


తీగుల్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, ఏఎంసి చైర్మన్

# 30న ఉపాధి హామీపై ప్రజా వేదిక

**మనూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఈ నెల 30వ తారీఖున మండలంలో కొనసాగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ అలివేలు మంగ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో 1 మార్చి 2023 నుంచి 31 మార్చి 2024 వరకు నిర్వహించిన పనులపై సామాజిక బృందం బాధ్యులు ఈ నెల 18వ తారీఖు నుంచి 28వ తేదీ వరకు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారన్నారు. తనిఖీలో తేటతెల్లమైన వివరాలను ఈ నెల 30న మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభం అయ్యే ప్రజా వేదికలో వివరాలు అందచేస్తామని తెలిపారు.

# జోగిపేట మార్కెట్ కమిటీలో నలుగురికి చోటు



జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరిస్తున్న కాంగ్రెస్ నేతలు

**పుల్‌కల్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఉమ్మడి పుల్‌కల్ మండలానికి చెందిన నలుగురికి చోటు దక్కడంపై కాంగ్రెస్ నేతలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. మార్కెట్ కమిటీలో పుల్‌కల్ మండలంలోని పెద్దారెడ్డిపేటకు చెందిన ఎర్ర ప్రతాప సింహం, ముద్దాయిపేటకు చెందిన మాజీ సర్పంచ్ కమాల్‌రెడ్డి, మండల కేంద్రమైన చౌటకూరు గ్రామానికి చెందిన డప్పు శంకర్, కోర్పోలుకు చెందిన దానంపల్లి బాలయ్యలను డైరెక్టర్లుగా నియమించిన విషయం విదితమే. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా పార్టీకి సేవలు అందిస్తున్న ఎర్ర ప్రతాపసింహం, కమాల్‌రెడ్డి, డప్పు శంకర్, దానంపల్లి బాలయ్యలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి దామోదర్ రాజనర్సింహ డైరెక్టర్ బాధ్యతలు అప్పగించేలా చర్యలు తీసుకున్నారు. పార్టీకి తమ సేవలను గుర్తించి మార్కెట్ కమిటీలో బాధ్యతలు అప్పగించిన మంత్రి దామోదర్ రాజనర్సింహాకు, మండల కాంగ్రెస్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# క్యాంపస్ సెలక్షన్‌లో విద్యార్థులకు ఉద్యోగాలు




ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు నియామకపత్రాలు అందచేస్తున్న దృశ్యం

**జహీరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో ఎంఎస్ఎన్ లాబరేటరీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాలో విద్యార్థులకు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. కళాశాలలో ఎంఎస్ఎన్ లాబరేటరీ ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ, హెచ్‌ఆర్ శంకర్ కసిరెడ్డి, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ లక్ష్మణ్‌ల నేతృత్వంలో నిర్వహించిన జాబ్ మేళాలో 28 మంది విద్యార్థులు హాజరు కాగా 19 మంది విద్యార్థులు మూడు రౌండ్‌లలో తమ సామర్థ్యాన్ని ప్రదర్శించి ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింత హరికుమార్, కళాశాల డైరెక్టర్లు వెంకట్‌రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, టాస్క్ కో-ఆర్డినేటర్ నర్సింలు, అధ్యాపకులు నందు గౌడ్, దత్తు, రమేష్, నికిత, దీపిక, నవీన, ఇస్రాత్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# సండే మార్కెట్‌లో నవంబర్ 2న సదర్ సమ్మేళన్



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సండే మార్కెట్‌లో ప్రతి సంవత్సరం మాదిరిగా నవంబరు 2వ తారీఖున సదర్ సమ్మేళన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, సదర్ కమిటీ బాధ్యులతో కలిసి ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సదర్ కమిటీ అధ్యక్షులు పల్సర్ రాజు, ఐలేష్ ఐలాపూర్, ఒగ్గు భిక్షపతి, తొంట నర్సింహ, కారికే అశోక్, ఊరెళ్ల వెంకటేష్, కారికే కుమార్, కుమ్మరి శ్రీరాములు, కుమ్మరి కుమార్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్చింగ్‌తో తేమశాతం అదుపు



రైతులకు సూచనలు చేస్తున్న ఉద్యానవన శాఖ అధికారి శైలజ

**కంది, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తోపగొండ, చేర్యాల గ్రామాలలో జిల్లా ఉద్యానవన శాఖాధికారి శైలజ రైతులు సాగు చేస్తున్న పంటలను సోమవారం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ మల్చింగ్ విధానంతో పండ్లు, కూరగాయలు తదితర పంటల సాగులో కలుపును నివారించుకోవచ్చని, ఫలితంగా ఖర్చులుతగ్గి ఆదాయం సమకూరుతుందన్నారు. మల్చింగ్ విధానంతో భూమిలో తేమ శాతాన్ని అదుపు చేయవచ్చన్నారు. ప్రభుత్వం రైతులకు ఉద్యానవన శాఖ ద్వారా మల్చింగ్‌కు 50 శాతం సబ్సిడీతో ప్రోత్సాహకం అందచేస్తోందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉద్యానవన కార్యాలయంలో తమ ధరఖాస్తులను అందచేయాలని శైలజ రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతులు ఫాతిమా, జ్యోతి, సంజీవరెడ్డి, జగన్‌రెడ్డి, పోలీసు రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

# చిల్వర పాఠశాలను సందర్శించిన మంత్రి



చిల్వర్ పాఠశాలలో మంత్రి దామోదర్ రాజనర్సింహాకు వినతిపత్రం అందచేస్తున్న హెచ్‌ఎం లక్ష్మణ్

**అల్లాదుర్గం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిల్వర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ సందర్శించారు. మనూర్ మండలంలోని బోరంచ గ్రామంలో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసేందుకు అల్లాదుర్గం మండలం మీదుగా వెళుతున్న మంత్రిని చూసేందుకు చిల్వర గ్రామం వద్ద గ్రామస్థులు, పాఠశాల విద్యార్థులు రోడ్డుపైకి రావడంతో గమనించిన మంత్రి వాహనాన్ని ఆపేసి విద్యార్థుల కోరిక మేరకు పాఠశాలకు చేరుకోగా ఎన్ఎస్‌ఎస్ విద్యార్థులు మంత్రికి సాదరంగా స్వాగతం పలికారు. పాఠశాలలో 8 తరగతి గదులు ఉండగా అందులో మూడు కంప్యూటర్ ల్యాబ్, సైన్స్‌వేర్ ల్యాబ్, ఆఫీస్ గది, 5 గదులలో మూడు గదులు శిథిలావస్థలో చేరుకోగా రెండు తరగతి గదులే చదువుకునేందుకు ఉపయోగంలో ఉన్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, మండల విద్యాధికారి ధనుంజయలు మంత్రికి వివరిస్తూ నూతన భవన నిర్మాణం కొరకు వినతిపత్రం అందచేశారు. విద్యాబోధన చెట్ల కిందనే కొనసాగుతున్నాయని, వర్షం కురిసిన సమయాల్లో ఎండ వేడిమి అధికంగా ఉన్న తరుణంలో విద్యను ఆర్జించేందుకు విద్యార్థులు, పాఠాలు బోధించేందుకు ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. వర్షాకాలంలో పాఠశాలకు వచ్చేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు పడరాని పాట్లు పడుతున్నారని పేర్కొన్నారు. పాఠశాల ప్రహరీ గోడ, ముందున కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని వినతిచేశారు. 5 తరగతులకు నూతన భవనం నిర్మించాలని సూచించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి, నూతన భవన నిర్మాణానికి సానుకూలంగా మంత్రి స్పందించినట్లు గ్రామస్థులు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి సుభాష్‌రావు, దేశ్‌పాండే, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు, నాయకులు, అధికారులు అంజాగౌడ్, రాజాగౌడ్, కిరణ్‌కుమార్, ఎం.నరసింహారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సాయిబాబా, సురేష్‌సెట్, యాదయ్య, జె.సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఎంతో అండ సిఎం సహాయనిధి

**కంగ్టి, అక్టోబరు 28 ప్రభాతవార్త:** సిఎం సహాయనిధి పేదలకు ఎంతో అండగా ఉంటుందని డిసిపి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. కంగ్టి మండల పరిధిలోని సర్దార్‌తండాకు చెందిన స్వరూప్ చంద్‌కు సిఎం సహాయ నిధి కింద నిధులు మంజూరయ్యాయి. సోమవారం నారాయణ ఖేడ్ ఎమ్మెల్యేన స్వగ్రహంలో లబ్దిదారునికి డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా సిఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంరలో మాజీ ఎంపిటిసి అర్జున్, సంగ్రామ్, గిరిధర్ చౌహాన్, బి.రాజు, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

# సిడిసి చైర్మన్‌గా అబ్దుల్ ముబీన్

**జహీరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కెర కర్మాగార షుగర్ కేన్ డెవలప్‌మెంట్ (సిడిసి) చైర్మన్‌గా అసంద్ గంజ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్‌ను నియమిస్తూ రాష్ట్ర షుగర్ కేన్ డెవలప్‌మెంట్ చీఫ్ సెక్రటరి జేయేష్ రంజన్ ఉత్తర్వులు జారీ చేశారు. సిడిసి సభ్యులుగా మండలంలోని అల్గోల్ గ్రామానికి చెందిన గంగారపు మల్లారెడ్డి, సజ్జారావుపేట తండాకు చెందిన చిన్న రాథోడ్ చందర్‌లను నియమించారు. మూడు సంవత్సరాల పాటు వీరు పదవులు నిర్వహిస్తారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కోనుగోలు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీత రెడ్డి

**శివ్వంపేట, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):** వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గోమారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు 500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. సన్న వడ్లు దొడ్డు వడ్లు రెండింటికి 500 బోనస్ ఇవ్వాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి కల్లూరి హరికృష్ణ,మాజి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,మాజి జీల్లా కొఆప్షన్ సభ్యులు మన్సూర్,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజి సర్పంచ్ లావణ్యామాధవరెడ్డి, మాజి ఎంపిటీసి నరసింహరెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

**కొండాపూర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో ఏరువాక కేంద్రం (డీఏఏటీటీసీ) సంగుపేట్, వ్యవసాయపరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్తలు సోమవారం పసుపు, వరి,ప్రత్తి,అల్లం,తమలపాకు పంటలను పరిశీలించారు. ప్రధానంగా పసుపులో చీడపీడలు, తెగుళ్ల యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పసుపుపంటలో విత్తినపంట మొలిచిన తరువాత మొక్కలపై ఎగదోసే పద్ధతి (ఎర్తింగ్ అప్) వల్ల నీరు, గాలి బాగా అంది పెరిగినదుంపను సూర్యరశ్మినుండి కాపాడటం వల్ల మార్కెట్‌లో మంచి నాణ్యత కలిగి మంచిరేటు లభిస్తుందన్నారు. పసుపుపంటలో దుంప కుళ్లుతెగులును గమనించారు. దీని నివారణకు మెటలాక్సిల్ 2గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి బిందు సేద్య పద్ధతిలో పంపడం ద్వారా నివారించవచ్చని తెలిపారు. వరిలో మణిపాండుతెగులు ఎక్కువగా ఉన్నా నివారణకు ప్రొపికొనాజోల్ మందును 1మి.లీ. లీటర్ నీటికికలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగుపేట్ శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ, సరిత, వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్తలు డా.శ్రీజయ, డా.శ్వేత, మండల వ్యవసాయాధికారి గణేష్,ఉద్యానవన అధికారి శైలజ, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రేమ్‌రాజ్,డీఏఏటీటీసీ-1 శ్రీకాంత్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

**చేర్యాల,అక్టోబర్ 28,ప్రభాతవార్త:** అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లతో పాటు ఒక హిటాచీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చేర్యాల మండలం కడవేర్గు గ్రామశివారులో సోమవారం మధ్యాహ్నం ఓ చెరువులోనుండి నల్లమట్టిని అక్రమంగా తరలిస్తున్నారని సిద్ధిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందడంతో వారితోపాటు చేర్యాల పోలీసులు మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదుచేశారు.

# తహసీల్దార్‌కు తపస్ వినతి పత్రం



తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న తపస్ ఉపాధ్యాయసంఘం నాయకులు

**జహీరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ ధర్మాగ్రహ దీక్షలో భాగంగా నాలుగు విడతల ఉద్యమ కార్యాచరణలో పెండింగ్ బిల్లులు, డీఏలు, పిఆర్‌సి సమస్యల పరిష్కారం కోసం తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల తహసీల్దార్‌కు తపస్ నాయకులు వినతి పత్రం అందచేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షులు దత్తాత్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బసవరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీపాల్, చంద్రశేఖర్, రాజు నాయక్, చంద్రశేఖర్, రమేష్, మొగులయ్య, మల్లయ్యస్వామి, శివాజీలు పాల్గొన్నారు.

# పోలీసు ఠాణాను సందర్శించిన ఎస్‌పి



పోలీసు ఠాణాలో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్‌పి ఉదయ్‌కుమార్‌రెడ్డి

**పాపన్నపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా ఎస్‌పి ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం పాపన్నపేటలోని పోలీసు ఠాణాను సందర్శించి ఠాణాలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రతి నెల 5 చొప్పున రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయని, వాటి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. 2022లో 60, 2023లో 54, 2024 అక్టోబరు వరకు 47 రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలకు సంబంధించిన కేసులు నమోదు అయినట్లు గుర్తు చేశారు. ఆత్మహత్యలు, నీటి ప్రమాదాలు తగ్గించడానికి ఏడుపాయల ప్రాంతంలో ప్రత్యేక పోలీసులను రద్దీ రోజుల్లో కేటాయిస్తున్నామన్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో నీటి ప్రమాదాల నివారణకు పోలీసు, నీటి పారుదల, రెవిన్యూ శాఖల అధికారులతో సమన్వయం చేసి ప్రత్యేకంగా గజ ఈతగాళ్లతో పాటు అందుబాటులో బోట్‌లు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. క్రైమ్‌రేట్ తగ్గేలా సిబ్బందికి తగు సూచనలు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలను తోలరాదన్నారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలపై ప్రయాణం చేయాలని సూచించారు. పోలీసు ఠాణా పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ సార శ్రీనివాస్, ఎఎస్ఐ సంగయ్య, రైటర్ నర్సింలు, రిసెప్షన్ చింటూ, భాగ్యలక్ష్మి, నాగలక్ష్మి, హఫీజ్, నర్సింలు, కృష్ణ, మధు, ప్రవీణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ కుక్కర్ షాక్‌తో మహిళ మృతి

**వెల్దుర్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎం. జలాల్‌పూర్ గ్రామానికి చెందిన రుక్కమ్మ (53) ఆదివారం రాత్రి ఇంట్లో వంట చేస్తుండగా ఎలక్ట్రిక్ కుక్కర్ స్విచ్ ఆన్ చేస్తున్న సమయంలో విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు వివరించారు.

# కంకర రోడ్డుతో తండావాసుల అవస్థలు



అసంపూర్తిగా ఆగిపోయిన రోడ్డు దృశ్యం

**ధూళిమిట్ట, అక్టోబరు 28, ప్రభాతవార్త:** అర్థాంతరంగా ఆగిపోయిన బిటిరోడ్డు పనులవల్ల తండా వాసులకు రోడ్డుప్రయాణం నరకంగా మారింది. సిద్ధిపేట జిల్లా ధూళిమిట్ట మండలంలోని బెక్కల్ గ్రామ పంచాయతీ పరిధిలోని శివాలితండా ప్రజల పరిస్థితి ఇది. గత ప్రభుత్వ హయాంలో తండాలకు సరైన రోడ్డు సదుపాయాలు లేకపోవడంతో కొండాపూర్ నుండి శివాలితండా మీదుగా రామవరం వరకు బిటిరోడ్ల నిర్మాణం కొరకు రూ.4 కోట్లు మంజూరు చేసింది. నిర్మాణం పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ 5కిలోమీటర్లు కంకర పోసి వదిలేయడంతో అసంపూర్తిగా ఈ రోడ్డుపనుల వల్ల అటు కొండాపూర్, ఇటు రామవరం వెళ్లే వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపై తండావాసులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రాక్టర్ నిర్మాణం ఆపివేసాడని ఆరోపిస్తున్నారు. పనుల్లో జరుగుతున్న నిర్లక్ష్యం పట్ల ఆంతర్యమేంటో అర్థం కావడంలేదని వాపోతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులు పూర్తిచేయించి వారి అవస్థలు తొలగించాలని వేడుకుంటున్నారు.

# పటాకుల దుకాణాలకు అనుమతులు పొందాలి




పటాకులు దుకాణాలకు అనుమతి అవసరమంటున్న ఎస్‌పి రూపేష్ చెన్నూరి

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** దీపావళి పండగను పురస్కరించుకుని పటాకుల దుకాణాల ఏర్పాటుకు ముందస్తుగా పోలీసుల నుంచి అనుమతి పొందాలని జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో పోలీసు కార్యాలయంలో ఎస్‌పి మాట్లాడుతూ ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ జనవాసాలకు దూరంగా దుకాణాలను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దుకాణాలు పెట్టాలనుకునే వ్యాపారులు సబ్ డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో అనుమతులు అందుకోవాలన్నారు. అనుమతులు లేకుండా దుకాణాలు నిర్వహిస్తే ఎక్స్‌ప్లోజివ్ యాక్ట్ 1884 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దళారులను ఆశ్రయించి ఆగం కావొద్దు



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

**పాపన్నపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను దళారులను ఆశ్రయించి ఆగం కావొద్దని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఎల్లాపూర్, పొడ్చేన్‌పల్లి తండా, గాంధారిపల్లి, కొడుపాక, శేరిపల్లి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకుని ఆర్థికంగా లబ్దిపొందాలని సూచించారు. జిల్లాలో 473 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులకు ఇబ్బందులు ఎదురుకాకుండా కేంద్రాల్లో సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో రైతులు గోస పడ్డారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న తపస్ నాయకులు

**పాపన్నపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త:** 100 రోజుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామన్న హామితో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలు చేసిన పాపాన పోలేదని తపస్ మండల శాఖ అధ్యక్షులు మంగ నరసింహులు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌కు తపస్ నాయకులతో కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మంగ నరసింహులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఏ, పిఆర్‌సి, పెండింగ్ బిల్లులకు పరిష్కారం చూపుతామని చేసిన హామీ ఏమయిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక ఒకే ఒక డిఏ మంజూరు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సాంప్రదాయబద్ధంగా రావాల్సిన డిఏలను సైతం రాజకీయం చేయడం దారుణమని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, జిల్లా బాధ్యులు ప్రసాద్‌రెడ్డి, రాజశేఖర్, నర్సింలు, యాదయ్య, ఉపాధ్యాయులు రమేష్, రాజేష్‌కుమార్, గుజ్జరి శ్రీహరి, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణనపై కార్యదర్శులతో సమీక్ష



పంచాయితీ కార్యదర్శులకు సూచనలు చేస్తున్న ఎంపిడిఓ

**నాగల్‌గిద్ద, అక్టోబరు 28, ప్రభాతవార్త:** త్వరలో జరుగనున్న కుల గణన సర్వేపై సోమవారం మండల అభివృద్ధి అధికారి కె.మహేశ్వర్‌రావు పంచాయితీ కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మహేశ్వర్‌రావు మాట్లాడుతూ కుల గణనల సర్వేలో నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు వహిస్తూ సర్వే నిర్వహించాలని కార్యదర్శులకు సూచించారు. సర్వేలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన పద్ధతులపై కార్యదర్శులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సిఎంఆర్‌ఎఫ్

**వెల్దుర్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** సిఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో మండల కేంద్రమైన వెల్దుర్తికి చెందిన అనీష్‌గౌడ్‌కు సిఎంఆర్‌ఎఫ్ నుండి మంజూరైన 60 వేల రూపాయల విలువచేసే చెక్కును బాధితుడి తండ్రి లింగంగౌడ్‌కు అందజేశారు. అలాగే వెల్దుర్తికి చెందిన ఎస్. ప్రవీణ్ గౌడ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తుచేసుకున్నారు. వీరికి 29 వేల రూపాయల విలువగల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు. ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యానికి గురై చికిత్సలు చేయించుకోలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షులు మహేష్‌రెడ్డి,మాజీ వైస్‌ఎంపిపి సుధాకర్ గౌడ్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి,నాయకులు శ్రీశైలం, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు హరీష్‌వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.